




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 31 | కర్నూలు | ఆదివారం 23 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## మిర్చి రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు కీలక సమావేశం



అమరావతి, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) : మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది.మిర్చి ధర నిర్ణయించాలని వైఎస్సార్సీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్రి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం చెప్పనున్నట్లు తెలిస్తోంది. అయితే మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోంది. అటు ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించారు. అలాగే ఈరోజు ట్రేడర్లతో కూడా సీఎం భేటీ అవడంతో మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని భావించవచ్చు.ఈ ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను వేశారు రైతులు. ఆ కొరత ఉన్నప్పటికీ గత ఏడాది నుంచి గోడౌన్‌లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి. ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

## అమరావతి పనుల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

అమరావతి, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) : రాజధాని అమరావతి పనులు ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక అప్డేట్ వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్ల ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు



టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది.అలాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆర్ఎస్ఎస్‌పై ప్రధాని ప్రశంసలు..


### దేశం కోసం జీవించాలన్న స్ఫూర్తి రగిలించిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) : దేశం కోసం జీవించాలన్న స్ఫూర్తిని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తనలో కలిగించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన 98వ అఖిల భారత్ మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగి 350 ఏళ్లైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి శతాబ్దం అయిన నేపథ్యంలో మోదీ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. తనతో పాటు దేశంలోని లక్షలాది మందిలో దేశం కోసం జీవించాలన్న తపన ఆర్ఎస్ఎస్ కలిగించిందని వ్యాఖ్యానించారు మహారాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలపై కూడా ప్రధాని ప్రశంసలు కురిపించారు. "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వెనక మారాఠీ మూలాలున్న వ్యక్తి ఉన్నారన్న వాస్తవం మాకందరికీ ఎంతో గర్వకారణం. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయ్యింది. వటవృక్షంలా విస్తరించింది'' అని అన్నారు.




ఆర్ఎస్ఎస్ కారణంగానే తనకు మరాఠీ భాష, సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధం ఏర్పడిందని అన్నారు. కొత్త తరాలకు భారతీయ సంస్కృతి, విలువలను పరిచయం చేసేందుకు ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాలుగా సాంస్కార యజ్ఞం చేస్తోందని వ్యాఖ్యానించారు.ఇక భారతీయ భాషల మధ్య ఎటువంటి శత్రుత్వ భావన లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారతీయ భాషలు పరస్పరం సుసంపన్నమయ్యాయని అన్నారు. ధైర్యస్థైర్యాలు, అందం, సున్నితత్వం, సమానత్వం వంటి అనేక భావాలతో కూడి పూర్తిస్థాయి భాష మరాఠీ అని వ్యాఖ్యానించారు. భాష పేరిట ప్రజలను విడగొట్టే ప్రయత్నం జరిగిన ప్రతిసారీ, భారతీయ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చిందని గుర్తు చేశారు. తప్పుడు భావనలకు దూరం జరిగి అన్ని భాషలను సంపన్నం చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. త్రిభాషా విద్యావిధానాన్ని తమపై రుద్దే ప్రయత్నం జరుగుతోందని తమిళనాడు సీఎం ఆరోపించిన నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం.. వాయిదా వేయలేం



విజయవాడ , ఫిబ్రవరి 22(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఫిబ్రవరి 23న) యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్ తెలిపిన ప్రకారం, ఓఒఅ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది.ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఓఒఅ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు.గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో ఉన్న సమాచారం ఆధారంగా తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలైనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది.ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది. మరోవైపు ఏపీపీఎస్సీ ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది.

## ప్రధాని మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్



హైదరాబాద్:(శ్రీచక్ర) గతేడాది డిసెంబరులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్ కు కీలకపదవి లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారి శక్తికాంత దాస్ ను ప్రధాని నరేంద్ర మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టర్మ్ లో మోడీ ప్రధాని పదవిలో ఎంతకాలం కొనసాగితే, శక్తికాంత దాస్ కూడా అంత కాలం పాటు ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగుతారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన పదవీకాలంపై ఇదే నిబంధన వర్తిస్తుంది. శక్తికాంత దాస్ తాజా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఆయన నియామకం అధికారికంగా పరిగణనలోకి వస్తుంది.

## అమరావతి నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు

### మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి

### 30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు

అమరావతి,ఫిబ్రవరి22(శ్రీచక్ర) రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించింది. . ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల పక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు.

## అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని నిర్ణయం : జగన్

కర్నూలు.(శ్రీచక్ర) .వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ఆయన నిర్ణయించుకున్నారు. జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడంపై వైసీపీ కీలక ఆప్డేట్ ఇచ్చింది.బడ్జెట్ సమావేశాలకు పార్టీ అధినేత జగన్‌తో పాటు, ఎమ్మెల్యేలు సైతం హాజరుకానున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది.అధికారం కోల్పోయిన తర్వాత జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కేవలం శాసనసభ్యులుగా



ప్రమాణస్వీకారం చేసేందుకు మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. అనంతరం జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ పూర్తి దూరంగా ఉంది.తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని.. సాధారణ ఎమ్మెల్యేగానే తనకు సమయం కేటాయిస్తే అసెంబ్లీలో గళం వినిపించలేమని జగన్ పేర్కొంటూ వస్తున్నారు.ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ సమావేశాలకు వెళ్తామని జగన్ పలు సందర్భాల్లో చెప్పడం జరిగింది.అయితే కూటమి ప్రభుత్వం తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టనుండటంతో జగన్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలోనే జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని భావిస్తున్నారు.ఎన్నికల సమయంలో భారీ హామిలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం , ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడానికి నిధులు లేవని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. సూపర్ సిక్స్ అమలు సాధ్యంపై చంద్రబాబు సైతం అసెంబ్లీలోనే తేల్చేశారు. దీంతో బడ్జెట్‌లో సూపర్ సిక్స్ అమలు వాటి కేటాయింపులపై నిలదీయడానికే జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారని తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్ అసెంబ్లీకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేశారు: పూనూరు గౌతమ్ రెడ్డి

అమరావతి(శ్రీచక్ర) : లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ ను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఫైబర్ నెట్ ను లాభాల బాటలోకి తెచ్చామని, అలాంటి సంస్థను నాశనం చేసేందుకు యత్నిస్తున్నారని గౌతమ్ రెడ్డి విమర్శించారు. 2014-19లోనే ఫైబర్ నెట్ లో చంద్రబాబు భారీ అవినీతి చేశారని, దీనిపై తమ హయాంలో విచారణ జరిపించామని తెలిపారు. చంద్రబాబు అవినీతి, అక్రమాలను సీఐడీ నిరూపించిందని చెప్పారు.

# సంపాదకీయం

## ఇండియానే ఊపేస్తున్న చావా...

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది.చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు.దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులుల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘులులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు వెన్ను చూపకుండా.. శంభాజీ మహారాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘులుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్.

## రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరించేందుకే రీ సర్వే - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.





భీమవరం /తుందుర్రు ఫిబ్రవరి 22( శ్రీ చక్ర )భీమవరం మండలంలో రీ సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తుందుర్రు గ్రామంలో జరుగుచున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, సరిహద్దుల మ్యాపులను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో రీ సర్వే పై ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్నారు. తొలుత రైతులతో మాట్లాడుతూ రీ సర్వే ప్రయోజనాలను వివరించి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులకు సంబంధించి రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. దస్తావేజులలో తప్పులు ఏమైనా ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుచుదన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యజమానులకు తెలియజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు ఏమైనా తెలియజేస్తే నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు ప్రయోగాత్మకంగా తప్పులు లేకుండా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు ముందుగా సమాచారం అందించిన తర్వాతే సర్వే నిర్వహించాలన్నారు. రైతులు అభ్యంతరాలను ప్రామాణికంగా తీసుకుని వాటిని నివృత్తి చేయాలని అన్నారు. దస్తావేజులు తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. గృహ నిర్మాణాలకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి.. జిల్లా కలెక్టర్‌తుందుర్రు గ్రామంలో ఎన్ని లేఔట్లు ఉన్నాయి, ఎంతమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకున్నారు తదితర వివరాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ 39 లబ్ధిదారులకు కేటాయించిన లేఅవుట్ బాగా లో లైన్ ఏరియాలో ఉందని, గృహ నిర్మాణాలకు అనువుగా లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులను ప్రోత్సహించి గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ-శ్రమ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను నమోదు చేయించాలి..గ్రామ పరిధిలోని అసంఘటిత కార్మికులను నూరు శాతం నమోదు చేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మంచి సర్వీసులను అందించి మన్ననలను పొందాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఉత్తమ సర్వీసులను అందించాలి... గ్రామంలో రిస్క్ ప్రెగ్నెన్సీలు ఏమైనా ఉన్నాయా అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. తల్లులు, గర్భవతులు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భవతులకు నిర్ణీత కాలంలో తగిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించాలన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడానికి చేస్తున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి..ఉపాధి హామీ కింద ఎక్కువ పనులు కల్పించడానికి అధికారులతో తరచూ సమావేశాలను నిర్వహించి సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని బృతిని పొందాలన్నారు. వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలిగ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఇంటి వద్ద నుండే తడి, చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలని సూచించారు. రోడ్లపై, రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోతున్నదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, డిప్యూటీ తహసిల్దార్ ఇ.నాగార్జున, ఎంపీడీవో ఎన్. మురళీ గంగాధర్, ఇరిగేషన్ ఏఈ ఎన్.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఆరేటి వీరాస్వామి నాయుడు, ఎంపీపీ వాసు, గ్రామ కార్యదర్శి భవాని, వీఆర్వో, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి మేయర్ పై అవిశ్వాసం

తిరుపతి, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మార్పులు జరుగుతున్నాయి. తిరుపతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 3 లక్షలపైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 50 డివిజన్లు ఉన్నాయి. 2020లో కొవిడ్ ప్రారంభ సమయంలో కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ధన, అర్థిక, అంగ బలంతో 50 డివిజన్లలో 25శాతం మాత్రమే ఎన్నికలు జరిగేలా చేసింది. అప్పట్లో కనీసం నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారి డాక్యుమెంట్లు సైతం లాకెళ్లిన ఘటనలు చూశాం. ఆ సన్నివేశాలను పోలీసులు చూస్తు ఉన్నారు తప్ప ఏమి చేయలేని పరిస్థితి. నామినేషన్లు దాఖలు చేసిన వారివి సైతం పత్రాలు చింపేసి అధికారులను అడ్డం పెట్టుకుని మరీ ఏకగ్రీవాలు చేశారు. ఆ సమయంలో కొవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో ఆ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొవిడ్ పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు 50గాను 48 సొంత చేసుకున్నారు. 1 మాత్రమే టీడీపీ కైవసం చేసుకోగ.. 1 డివిజన్ కార్పొరేటర్ కోర్టును ఆశ్రయించగా ఎన్నికలు లేకుండా పోయింది.50 మంది కార్పొరేటర్లు మేయర్‌గా బీసీ (యాదవ) వర్గానికి చెందిన డాక్టర్ శిరీష ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్ర నారాయణను నిలబెట్టారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం రెండో డిప్యూటీ మేయర్ కోసం జీవో విడుదల చేయగా రెండో డిప్యూటీ మేయర్‌గా అప్పటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని ఎన్నుకున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ తరపున కార్పొరేటర్లు నోరు సైతం మెదపకుండా వారికి కావాల్సింది చేసుకుంటూ కౌన్సిల్ సమావేశం మీడియా సైతం అనుమతి లేకుండా పాలన సాగించారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరపున తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 60వేల పైగా మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 4 కార్పొరేటర్లు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత కొంత మంది కార్పొరేటర్లు సైతం వైసీపీ వీడి కూటమి వైపు మొగ్గు చూపినా తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. అప్పటి వరకు బాగానే ఉన్నా మేయర్ తన పదవితో ఎమ్మెల్యే సహా ఎవర్నీ మాట్లాడనీయకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కార్పొరేటర్లను టార్గెట్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమి కారణంగా రెండో డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ పోస్టు ఖాళీ కావడంతో ఇటీవల డిప్యూటీ మేయర్ పోస్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు జరిగాయి. ఈ డ్రామా మధ్యే 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ ముని కృష్ణ డిప్యూటీ మేయర్ ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక తరువాత తొలి తిరుపతి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ ముని కృష్ణ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆ తరువాత బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం అజెండా అంశాలు చర్చకు వచ్చాయి. తన ముందే డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా అధికారులు దౌర్జన్యానికి దిగారని వారిపై చర్యలు తీసుకోవాలని మేయర్ డాక్టర్ శిరీష డిమాండ్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన కమిషనర్ మౌర్య క్షమాపణ చెప్పి ఏమి జరిగిందో విచారణ చేస్తామని చెప్పారు. అయితే దానికి సంతృప్తి చెందని మేయర్ కౌన్సిల్ నుంచి బాయ్ కాట్ చేశారు. దీంతో ఏమి చేయాలో తెలియక... కోరం నిర్ణయం మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు డిప్యూటీ మేయర్ గా ఉన్న ముద్ర నారాయణను మేయర్ గా పెట్టి కౌన్సిల్ పూర్తి చేశారు.తిరుపతి మేయర్ ఉన్న అక్రమంగా భవనాలకు ఎలా అనుమతి ఇచ్చారు. కార్పొరేటర్లు చర్చకు దిగారు. మేయర్ హోదాలో సభ నుంచి బాయ్ కాట్ చేయడం ఏంటని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటే అవిశ్వాసం పెట్టి ఆమెను పదవి నుంచి తొలగించాలని పావులు కదుపుతున్నారు. బీసీ (యాదవ్) సామాజికవర్గానికి చెందిన ̄ పదవి కోసం ఎదురుచూస్తుండగా ఇదే అదునుగా భావించి మరింత వేగంగా కార్పొరేటర్లతో చర్చలు జరుపుతున్నారు. మార్చి నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నారు. మిగిలిన 8 నెలల కాలంలో మేయర్ పదవి సొంతం చేసుకోవడం వల్ల ఏమి లాభం ఉంటుందనేది కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఏమి జరుగుతుందో మార్చి వరకు వేచి చూడాల్సిందే.

## 4 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్లు రద్దు

విజయవాడ, ఫిబ్రవరి 22 (శ్రీచక్ర) రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తామని.. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోదియా తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 13 లక్షల ఎకరాల్లో.. 4 లక్షల ఎకరాలను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించినట్లు ఆర్పీ సిసోడియా స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెంట జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అక్రమంగా చేసిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తామని వెల్లడించారు.ఏపీలో దాదాపు 13 లక్షల ఎకరాలకు గానూ 4 లక్షల ఎకరాల భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు రెవెన్యూశాఖ గుర్తించినట్లు చెప్పారు. ఈ లక్షల ఎకరాల భూముల్లో 25 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్ చేసినట్లు వెల్లడించారు. ఆ భూముల్లో 8 వేల ఎకరాల వరకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలినట్లు స్పష్టం చేశారు. ఇక నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన 4 లక్షల ఎకరాల భూములతోపాటు ఈ 8 వేల ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆర్పీ సిసోడియా తేల్చి చెప్పారు.గతేడాది అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల కాలిపోవడంతో మొత్తం ఆఫీస్ దెబ్బతింది. ఈ క్రమంలోనే మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీస్‌ను పునరుద్ధరించగా.. ఆ కార్యాలయాన్ని ఆర్పీ సిసోడియా బుధవారం ప్రారంభించారు.

## ఆటోను ఢీకొన్న లారీ.. ఇద్దరికి గాయాలు






మంత్రాలయం , ఫిబ్రవరి 22(శ్రీచక్ర) : ఆటోను లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు చిలకలడోణ గ్రామానికి చెందిన ఎరకల కృష్ణ మూర్తి తన ట్రాలీ ఆటో ను ఒక హోటల్ ముందు అపుకొనిఉన్నాడు.అయితేరాయచూరు జిల్లా సింధునూరు తాలూక కల్మంగి గ్రామానికి చెందిన రాఘవేంద్ర నాయక్ ఎమ్మిగనూరు వైపునుంచి లారీ అతివేగంగా , హారన్ కొట్టుకుండా వచ్చి ఆటోనుఢీ కొట్టింది.ఆటో వెనక నిలిచిన ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి.దీంతో ఆటో ముందు భాగంగా పూర్తిగా దెబ్బతింది.గాయాలైన ఇద్దరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎరకల కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాఘవేంద్ర నాయక్ పై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## టేకి డ్రెయిన్లో దూసుకుపోయిన లారీ...!

### స్థానికులు సహాయంతో లారీ క్లినర్ డ్రైవర్ క్షేమం





కాజులూరు, ఫిబ్రవరి 22( శ్రీచక్ర)గొప్ప రేవు వద్ద టేకి డ్రెయిన్లో కర్ణాటక చెందిన ఒక లారీ రైలింగ్ ని గుద్దుకుని దూసుకుపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాన్ని నష్టం జరగలేదని తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే కాజులూరు మండలం ఉప్పుమిల్లి శివారులో గొప్పిరేవు వద్ద యానం -ద్రాక్షారామ ప్రధాన రహదారిలో టేక్ డ్రైన్ పైన గల వంతెనకు గల సపోర్ట్ ని (రైలింగ్) కర్ణాటక చెందిన ఒక లారీ గుద్దడంతో వంతెనగల సపోర్టు పూర్తిగా ధోత్సవ లారీ డ్రైవింగ్ లో పల్టీ కొట్టింది. అయితే ఈ ప్రమాదం యానం నుండి ఖాళీగా వస్తున్న ఈ లారీ శుక్రవారం అర్ధరాత్రి 12 దాటిన తర్వాత (మిడ్ నైట్) బయలుదేరి రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే ప్రమాద సంఘటనా స్థలానికి సమీపంలో చెరువులో ఉండటంతో బారీశబ్దం రావడంతో చుట్టుపక్కల గల పలువురు గమనించి చెరువుల్లో చేపలకు మేత వేసే తెప్పలను తీసుకువచ్చి క్లీనర్ డ్రైవర్లను రక్షించినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో స్థానిక గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ సంప్రదించగా ట్రైన్లో లారీ పడిపోవడం వాస్తవమేనని లారీ రిజిస్ట్రేషన్ బట్టి కర్ణాటక రాష్ట్రానికి చెందిన గుర్తించినట్లు తెలిపారు. ప్రమాదంలో ఎవరికి ఏవిధమైన ప్రాణనష్టం జరగలేదని అర్థమైనట్లు తెలిపారు.కాగా సంఘటనాస్థలానికి వెళ్ళి చూడగా డ్రైవర్ పరారీలో ఉన్నట్లు అర్థమైంది అన్నారు. అయితే వంతెన రైలింగ్ పాడవడంతో ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయంలో ఫిర్యాదు చేశారని ఆకోణంలో దర్యాప్తు చేసినట్లు ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు.

## ఒక్క రోజే ప్లీనరీ

కాకినాడ ఫిబ్రవరి 22(శ్రీచక్ర) జాతీయ పార్టీ అయినా ప్రాంతీయ పార్టీ అయినా ప్లీనరీ అంటే ఆ పార్టీ కార్యకర్తలకు అభిమాన శ్రేణులకి పండగనే చెప్పాలి. సాధారణంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లీనరీలు ఏర్పాటు చేస్తుంటారు పార్టీల అధినేతలు. పార్టీ శ్రేణులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడానికి ప్లీనరీలను ఏర్పాటు చేస్తాయి రాజకీయ పార్టీలు. పవన్ కల్యాణ్ లాంటి విపరీతమైన జనాకర్షణ ఉన్న నాయకుడు తన పార్టీకి ప్లీనరీ ఏర్పాటు చేస్తే ఆయన అభిమానులకు కార్యకర్తలకు ఎంతటి ఉత్సాహం ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇప్పుడు జనసేన నేతలు, ఆయన అభిమానులు దాని కోసమే ఎదురు చూస్తున్నారు. పార్టీ స్థాపించిన పదేళ్లకు అధికారంలోకి వచ్చాం ప్లీనరీ ధూంధాంగా చేస్తారని రెండు రాష్ట్రాల్లోని జనసైనికులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉన్నారు. ఇదిగో అదిగో అంటూ చాలా కాలం నుంచి వారిని ఊరిస్తూ వచ్చిన పార్టీ చివరకు విషయాన్ని చాలా కూల్‌గా చెప్పేసింది. ఈసారి పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గంలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయబోతున్నారని పేర్కొంది. అయితే అందులో కూడా భారీ ట్విస్ట్ ఇచ్చింది జనసేన అధినాయకత్వం. కొద్ది కాలంగా ప్రచారంలో ఉన్నట్టు మూడు రోజులు కాకుండా కేవలం ఒక్కరోజుకే ప్లీనరీని పరిమితం చేసింది. నిన్న మొన్నటి వరకు పిఠాపురంలో ఈ ప్లీనరీ మూడు రోజులు పాటు జరుగుతుంది

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఫిబ్రవరి 22 (శ్రీచక్ర): నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఆయన బి.క్యాంపు, శరీన్ నగర్, రాఘవేంద్ర నగర్ ప్రాంతాల్లో, పూర్తైన రహదారులు, మురుగు కాలువలు,కల్వర్టు నిర్మాణ పనులను, అలాగే పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధిపనులనిర్మాణాల్లోనాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, క్యూరింగ్ పూర్తి అయిన తరువాతనే పనుల చివరి బిల్లులుపెట్టాలనిఅధికారులకుసూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిది

## జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య



కర్నూలు, ఫిబ్రవరి 22 (శ్రీచక్ర): ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం 178 వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అన్నారు.. మల్లారెడ్డి మరియు సీతమ్మ దంపతుల కుమారుడైన నరసింహారెడ్డి 1806 నవంబర్ 24న నంద్యాలలో రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు. 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని అయితే అంతకు 10 సంవత్సరాల ముందే 1847లోనే నరసింహా రెడ్డి గారు ఈస్ట్ ఇండియా కంపెనీ మీద తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందన్నారు.. ఈస్ట్ ఇండియా కంపెనీ మీద ఎదురుదాడి చేయడం,రైతులు కట్టే శిస్తుల పై వ్యతిరేక పోరాటం చేయడం ఆ విధంగా విప్లవకారుడిగా ప్రసిద్ధి చెందారన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రెవెన్యూ శిస్తు కోసం రైతులను పట్టిపీడించడం వీటన్నిటికీ అయిన తిరుగుబాటు చేయడం ద్వారా శిస్తుభరణాన్ని కూడా ఆపారన్నారు. ట్రెజరీ ని ముట్టడించి బ్రిటిష్ అధికారిని హతమార్చడం జరిగిందన్నారు.. అందుకు సంబంధించి అతని మీద కేసు పెట్టి ఉరి తీయడం ద్వారా అతను వీర మరణం పొందారన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఏ మాత్రం భయపడకుండా హక్కుల కోసం పోరాడి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి పోరాట పటిమ, వీరత్వం, పౌరుషం ప్రతి ఒకరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు... సమాజం కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. స్వప్రయోజనం కోసం కాకుండా దేశం కోసం, సమాజం కోసం ప్రజల సంక్షేమ కోసం తిరుగుబాటు చేసి ప్రాణాలను అర్పించారన్నారు.. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీ పాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీమతి బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య లు స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు..

# విశ్వ హిందు పరిషత్ లో బాధ్యత కలిగిన ప్రతి కార్యకర్తకు శిక్షణ అవసరం

## విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి






కర్నూలు, డిబ్రవరి 22 (శ్రీచక్ర): జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్ద గల విజ్ఞాన పీఠం (అరక్షిత శిశు మందిరం)లో శనివారం విశ్వ హిందూ పరిషత్ 2 రోజులు జిల్లా "అభ్యాస వర్గ" (శిక్షణా తరగతుల)ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరంఉద్ఘాటనసందర్భంగా విశ్వహిందూపరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ సంస్థలో బాధ్యతలు తీసుకున్న, శిక్షణా నంతరం బాధ్యతలు తీసుకుంటున్న కార్యకర్తలందరికీ సంస్థ యొక్కవిధి, విధానాలు,లక్ష్యాలు,హిందూ సమాజం కోసం సంస్థ చేసే కార్యకలాపాల అవగాహన కోసం,సంస్థనుగ్రామగ్రామాన విస్తరించడంకోసంప్రతిజిల్లా,ప్రఖండ, బస్తీ,గ్రామస్థాయి కార్యకర్తలకు రెండురోజుల జిల్లా అభ్యాసవర్గ(శిక్షణా తరగతులు) నిర్వహిస్తున్న ఈశుభసందర్భంలోశిక్షణకు వచ్చిన కార్,కర్తలం దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య మాట్లాడుతూ నూతనంగా గ్రామస్థాయి నుండి ఈ శిక్షణా తరగతులకు విచ్చేసిన కార్యకర్తలు రెండు రోజులపాటు ఇక్కడ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో శ్రద్ధతో ఇకైకడ చెప్పిన ప్రతి విషయాన్ని రాసుకుని, శిక్షణ పూర్తి అయిన తరువాత మీ మీ కార్యక్షేత్రాలలో విశ్వ హిందూ పరిషత్ కార్యకలాపాలను విస్తరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళిగి వ్యాసరాజ్,రాష్ట్ర సహకార్యదర్శి యస్.ప్రాణేష్, అభ్యాసవర్గ అధికారిఅనంత విశ్వప్రసాద్,కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి,జిల్లా కార్యదర్శి, అభ్యాసవర్గ వ్యవహార కర్త మాళిగి భానుప్రకాష్ ,సహకార్యదర్శి శిక్షణా తరగతుల పర్యవేక్షకులు గూడూరు గిరిబాబు ,వ్యవస్థా ప్రముఖ్ ఈపూరి నాగరాజు, అయోధ్య శ్రీనివాస రెడ్డి, ఈపూరి లక్ష్మి, మాళిగి పావని, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# జనన మరణ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు మంజూరుపై అవగాహన




కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 22(శ్రీచక్ర ): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో జనన మరణ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ మరియు వివాహ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే అంశాలపై రెవిన్యూ, పంచాయతీ, రిజిస్ట్రేషన్ మరియు మున్సిపల్ అధికారులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ హిందూ మ్యారేజ్ యాక్ట్ 1955 మరియు స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1945 ప్రకారం వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని తెలిపారు. కర్నూలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సందీప్ కుమార్ మాట్టాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకొన్నా 15 రోజుల లోపల మంజూరు చేస్తామని తెలిపారు. కోడుమూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్టాడుతూ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పల్లెలలో అయితే నెల ఆదాయం ఖీబ.10,000/- ఉంటే పట్టణనీలో అయితే ఖీబ.12,000/- ఉంటే జారీ చేస్తామని తెలిపారు. మున్సిపల్ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణా మాట్టాడుతూ మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు నమోదు చేసుకొన్నా ఏడు రోజుల్లో మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ జిల్లా ఆరోగ్య అధికారి విశ్వనాధ రెడ్డి, రిజిస్ట్రేషన్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, పంచాయతీ సెక్రటరీలు, మునిసిపల్ జనన మరణ ధ్రువీకరణ కరణ అధికారులు పాల్గొన్నారు.

# కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా టీజీ వెంకటేష్ సేవలు

### ఆర్య వైశ్య వధూవరుల పరిచయ వేదిక జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన ఆర్య వైశ్యులు








కర్నూలు, ఫిబ్రవరి 22(శ్రీచక్ర): రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో ఉన్న ఆర్య ఫంక్షన్ హాల్ లో శనివారం కర్నూలు ఆవోప ఆధ్వర్యంలో శ్రీ టి జి లక్ష్మి వెంకటేష్ ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య యువతీ యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిజిస్టర్ చేసుకున్న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ మాట్లాడుతూ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆయన సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కులమతాలు రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు .ఆయన సహకారంతో అవోప ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సామాజిక వర్గంలో క్రమశిక్షణ అధికంగా ఉంటుందని, నేటి యువత ఆ సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు .ఆర్యవైశ్య సామాజిక వర్గంలోని ప్రస్తుత యువత తల్లిదండ్రుల మార్గదర్శనంలో ముందుకు సాగాలని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పాశ్చాత్య ధోరణి అధికంగా ఉందని దాని ప్రభావం మన దేశంలో కూడా ఉన్న నేపథ్యంలో యువత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు .తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెద్దవారిని చేస్తారని, అలాంటి పిల్లలు బాధ్యతగా మెలిగి జీవితంలో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలని సూచించారు. చాలామంది యువత తల్లిదండ్రుల మాట కాదని సొంత ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని ఆయన వివరించారు. ఎవరైనా వివాహం చేసుకునే సందర్భంలో తాము చేసుకునే వ్యక్తి అన్ని విధాల ఆమోదయోగ్యుడై ఉండేలా చూసుకోవాలన్నారు.అవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమందికి వివాహాలు జరిగేలా చేయడం అభినందనీయమని స్పష్టం చేశారు .గతంలో అవోపా ఆధ్వర్యంలో జరిగిన వివాహ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమంలో వివాహం చేసుకొని అన్యోన్యంగా జీవిస్తున్న దంపతులను సన్మానించారు. అనంతరం అవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



# గురువైభవ ఉత్సవాలకు కర్ణాటక సీఎం, కేంద్ర మంత్రులకు ఆహ్వానం





మంత్రాలయం, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుంచి 6వ వరకు జరుగు గురువైన మహోత్సవాలకు రావాలని కోరుతూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, కేంద్ర మంత్రి కుమారస్వామి లకు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థలు ఆదేశాల మేరకు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి ఆహ్వాన పత్రికలను బెంగళూరు లోని వారి స్వగృహంలో అందజేశారు.

# పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




మంత్రాలయం, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) : మంత్రాలయం పరిశుభ్రత కు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మంత్రాలయం గ్రామ పంచాయతీ పరిధిలో ఈవో నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన చెత్త సేకరణ అవగాహన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని డిఎల్ పీవో నూర్జహాన్ హాజరై పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులందరూ మా ఊరులో చెత్త సేకరణ కేంద్రం ఉంది పంచాయతీ తరుపున ప్రతి రోజు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ప్రభావతి, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి, వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా శ్రీశ్రీ హాజరత్ అల్లీ సాహెబ్ ఉరుసు మహోత్సవం,



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 22 (శ్రీ చక్ర):-గోనెగండ్ల మండలంలోని హెచ్.కైరవాడి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ హజరత్ అల్లీ సాహెబ్ స్వాముల వారి ఉరుసు మహోత్సవం సందర్భంగా హెచ్. కైరవాడి గ్రామంలో పర్యటించి శ్రీశ్రీ హజరత్ అల్లీ సాహెబ్ స్వాముల వారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలన్నదే తమ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అన్నదమ్ముల లాగా కలిసి మెలసి ఉండే విధంగా చల్లగా దీవించాలని శ్రీ శ్రీ హజరత్ అలీ స్వామిని కోరుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా
# కవలల దినోత్సవం...!





రామచంద్రపురం, ఫిబ్రవరి 22(శ్రీచక్ర) అంతర్జాతీయ కవలల దినోత్సవం పురస్కరించుకుని శనివారం మోడరన్ విద్యాసంస్థల్లో ఘనంగా కవలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో చదువుతున్న కవలలతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం రావు, వారిని అభినందన పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ సైన్స్ ప్రకారం ఆలస్యంగా జన్మించిన శిశువే వయసులో పెద్దగా పరిగణించాలన్నారు. కవలలు రూపంలోనే కాక అభిరుచులు, అలవాట్లు, ఆలోచన విధానంలో కూడా సారూప్యత కలిగి ఉండటం ఆసక్తిదాయకం అన్నారు.

## తాడేల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మిన్

**మహిళలు, బాలికలపై జరిగే నేరాల పట్ల మరియు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి....- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మిన్.**



తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 22( శ్రీ చక్ర) వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , తాడేల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఎస్పీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో మొక్క ను నాటినారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్థానిక శాంతిభద్రతల పర్యవేక్షణ మరియు ఇతర ప్రాధాన్యత గల అంశాలను అధికారులను అడిగి తెలుసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ముందస్తుగా చర్యలు తీసుకొని శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు మహాశివరాత్రి వేడుకల సమయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ప్రతి రికార్డ్ను పరిశీలించి, ప్రతి రికార్డుకు సంబంధించిన సమాచారాన్ని డి.ఎస్.పి గారిని, సి.ఐ ని అడిగి తెలుసుకున్నారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, అలాగే పెండింగ్ కేసులపై ప్రత్యేక చొరవ చూపి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు.అలాగే సమస్యతో వచ్చిన ప్రజలు ఫిర్యాదు చేసే సమయంలో వారితో మర్యాదపూర్వకంగా మెలుగుతూ స్నేహపూర్వక పోలీసింగ్ అందించేలా ప్రతి ఒక్క సిబ్బంది వారితో మెలగాలని, ఫిర్యాదుల స్వీకరణ లో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు.తాడేల్లిగూడెం టౌన్ ప్రాంతం నిత్యం వాహన రాకపోకలతో, ట్రాఫిక్ తో రద్దీగా ఉండే ప్రాంతం కనుక దానికి అనుగుణంగా సిబ్బంది యొక్క విధులు కేటాయిస్తూ, ట్రాఫిక్ కు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్లలో, రద్దీ ప్రదేశాలలో మరియు నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని తెలియజేశారు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క సంక్షేమం లో రాజీ పడవద్దని, వారి యొక్క ప్రతి సమస్యను తెలుసుకుని దానికి అనుగుణంగా వారికి విధులు కేటాయించాలని తెలిపారు. రికార్డులన్నింటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం పరిచి, రికార్డ్స్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, సిబ్బంది విధులు విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్ తాడేపల్లిగూడెం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. సుబ్రహ్మణ్యం , సబ్ ఇన్స్పెక్టర్లు పి. నాగరాజు బి. శ్రీనివాస్ మరి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్నాకేంటీన్లు...!

## రామచంద్రపురం ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, ఫిబ్రవరి 22(శ్రీచక్ర)పేద ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్షయపాత్రగా అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయని ఆహార నాణ్యతపై అధికశాతం మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల తెలిపారు . శనివారం ఆమె స్థానికంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సందర్శించి ప్రాంగణం, ప్లేట్లు పరిశుభ్రత, ఆహార నాణ్యత, టోకెన్లు జారీ, సకాలంలో క్యాంటీన్ తెరవడం వంటి అంశా లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో ఒక వరంగా కాగా కీలకంగా మారాయన్నారు.వివిధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీన్లను ఆశ్రయించి ఆకలి తీర్చుకుంటున్నారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈక్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యా ర్థులు, పొట్టకూటి కోసం పల్లెలనుంచి,పట్టణాలకు వచ్చే రోజువారీ కూలీలు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడే ఆటో డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగులు. ఇతరులకు అన్న క్యాంటీన్లే ఆకలి తీరుస్తున్నాయన్నారు అల్పాహారమైనా, భోజనమైనా రూ.5 కే అందిస్తుందని రోడ్డు పక్క టీ తాగాలన్నా కనీసం రూ 10 లు వసూలు చేస్తున్నారని



అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా మధ్యా హ్నం, రాత్రికి భోజనమైనా ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ లభించదని అక్కడి కొచ్చే వారంతా ముక్త కంఠంతో చెబుతున్నారన్నారు.నిరాశ్రయులు, పూట గడవని నిరుపేదలు మాత్రమే కాదుమధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని గ్రామాల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల నిమిత్తం అసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నా రన్నారు. హోటళ్లకు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు అన్నా క్యాంటీన్లో రూ. 5, చాలక పోతే మరో రూ 5 ఇచ్చి మరో టోకెన్ తీసుకొని సంతృప్తిగా ఆకలిని తీర్చుకుంటున్నా రన్నారు ఒక్కసారైనా అన్న క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు



వ్యాపారులు. తాపీ కార్మికులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆద రాభిమానాలను చూర గొనీటున్నాయన్నారు వందలాది మంది విద్యార్థులు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తున్నార న్నారు. వీటి పుణ్యమా అని రోజువారీ కూలీలే కాదు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొనే విద్యార్థులకు రూ. 15 కే మూడు పూటలా కడుపు నింపుకుంటున్నా రన్నారుఅక్కడ కొచ్చిన అందరూ ఆహారం, ఇతర ఏర్పాట్ల పై సంతోషం వెలిబుచ్చు తున్నారన్నారు ఆహార నాణ్యతపై అధిక శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని. పరిశుభ్రత, నాణ్యతపై మరింత శ్రద్ద పెట్టారని కొందరు సూచిం చారన్నారు.. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**వ్యాను బోల్తా -తప్పిన పెనుప్రమాదం...!**
**ప్రమాద బాధితులకు మంత్రి తండ్రి సత్యం పరామర్శ .**
**మంత్రి సుభాష్ సూచనతో వైద్య సిబ్బంది అప్రమత్తం.**
**మెరుగైన వైద్యం కోసం ఇద్దరు మహిళలు కాకినాడ ఆసుపత్రికి తరలింపు.**







రామచంద్రపురం, ఫిబ్రవరి 22(శ్రీచక్ర).ద్రాక్షారామం పోలీసుస్టేషన్ పరిదిలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 47 మంది మహిళలకు కపెనుప్రమాదం తప్పింది.దీంతో క్షతగాత్రులకు హూటాహూటీన ఏరియాలో ఆసుపత్రిలో తక్షణవైద్య చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది.రామచంద్రపురం మండలం వేగాయమ్మ పేట సమీపంలో శనివారం వ్యాను బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన 47 మంది మహిళలకు తక్షణ వైద్య సహాయం అందేలా కృషి చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం. వివరాల్లోకి వెళితే తోటపేట నుంచి భట్లపాలిక గ్రామానికి ఒక శుభకార్యం నిమిత్తం సుమారు 47 మంది మహిళలు ప్రైవేట్ వ్యానులో బయలుదేరారు. వ్యాను వేగాయమ్మపేట వద్దకు చేరుకోగానే వ్యాన్ టైరు వెనుక భాగం విరిగిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది. దీంతో ఆ వ్యానులో ప్రయాణిస్తున్న 47 మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న మంత్రి సుభాష్ తన తండ్రి వాసంశెట్టి సత్యంను వెంటనే అప్రమత్తం చేసి రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ కు వెళ్లి ఆసుపత్రి సూపరిండెంట్ డా. ప్రవీణ్ కు ప్రమాద సంఘటన వివరించి రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు సత్వర వైద్యసేవలు అందేలా చేయాలని అప్రమత్తం చేశారు. క్షతగాత్రులు ఆసుపత్రికి చేరుకోక ముందే సత్యం, తన అనుచరులతో ఏరియా ఆసుపత్రికి చేరుకొని బాధితుల కోసం వైద్య బృందాన్ని అప్రమత్తం చేసి సకాలంలో వైద్య సేవలు అందేలా కృషి చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మహిళలను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ లావణ్య కుమారితో మంత్రి సుభాష్ ఫోన్ లో మాట్లాడారు. మిగిలిన క్షతగాత్రులకు రామచంద్రపురం ఏరియా హాస్పిటల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకొని వైద్య బృందాన్ని అప్రమత్తం చేసిన మంత్రి సుభాష్కు,సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ పోరాట యోధుడు కామ్రేడ్ పంతగిరి రాఘయ్య ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలి : ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య

శ్రీచక్ర ప్రతినిధి సైదాపురం ఫిబ్రవరి 22మైనింగ్ మాఫీయా కబంధ హస్తం లోని భూమిని పేదప్రజల కు భూ పోరాటము తో 76 ఎకరాల ప్రభుత్వ భూమి నీ పంచాలని కామ్రేడ్ పంతగిరి రాఘయ్య పోరాడుతున్నారని ఆ భూములను కాపాడుకోవాలని అగ్రకుల భూస్వామ్య పెత్తందారీ శక్తులు మైనింగ్ యాజమాన్యం కలిసి 2014 ఫిబ్రవరి 22 వ తేదీ అత్యంత దారుణంగా హత్య చేయ బడ్డారని ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య అన్నారు. ఈ సందర్భంగా సైదాపురం మండలం లోని తమ్మల తలుపూరు చావ తిప్ప లోని కామ్రేడ్ పంతగిరి రాఘయ్య స్థూపానికి 11 వ వర్ధంతి సందర్భంగా ఏ ఐ కె ఎం ఎస్ నాయకుడు వెంకటయ్య అధ్యక్షతన ఏ ఐ కె ఎం ఎస్ , ఐ ఎఫ్ టి యు యూనియన్ నాయకుల ఆద్వర్యం లో పూల మాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య మీడియా తో మాట్లాడుతూ తుమ్మల తలుపూరు గ్రామం లోని భూ స్వాముల ఆక్రమణ లోని400 ఎకరాలు ఫారెస్ట్ శాఖ ఆక్రమణ లోని 75 ఎకరాలు కనకదుర్గా ఉమా మహేశ్వర మైకా గని ఆక్రమణ లో వున్న 76 ఎకరాలు ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని నిరవధికంగా పెద్ద ఎత్తున కామ్రేడ్ పంతగిరి రాఘయ్య ఆద్వర్యం లో ఉద్యమం నడిచిందన్నారు. ఈ భూములను పేదలకు పంపిణీ కాకుండా చేయాలని ఉద్యమాన్ని అణచి వేయాలని ఈ గ్రామ మాజీ వి ఆర్ ఓ పెత్తం దారి గా వున్న వెంకటయ్య నాయుడు, మైకా గని యజమాని భాస్కర్ రెడ్డి శేఖర్ రెడ్డిలు హత్య చేయించారని వీరి పై హత్య కేసు కూడానమోదైందన్నారు.నేటి వరకు పంతగిరి రాఘయ్య ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయలేదని ఆరోపించారు.కామ్రేడ్ పంతగిరి రాఘయ్య లేని లోటు తీరదని ఆయన ఆశయాలను నెర వేరుస్తామన్నారు. అనంతరం ఐ ఎఫ్ టి యు నాయకులు కె రమేష్ మాట్లాడుతూ పంతగిరి



రాఘయ్య ను దారుణంగా హత్య చేసిన దుర్ఘటన 11 సంవత్సరాలు అవుతున్నా ఈ హంత కులను కుట్ర దారుల ను ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు.హత్య ను యాక్సి డెంట్ గా మార్చే కుట్ర నాటి ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వాల వరకు జరుగుతోందన్నారు. ఈ కేసు పై హై కోర్టు లో ఫిల్ వేయటం జరిగిందన్నారు. ఈ హత్య చేసిన వారిని కుట్ర లు పన్నిన వారు నీ అరెస్టు చేసి శిక్షించేంత వరకు ఏ ఐ కె ఎం ఎస్ శక్తి వంచన లేకుండా పోరాడుతుందన్నారు.పి ఓ డ బ్ల్యు మహిళా నాయకురాలు బి మమత మాట్లాడుతూ కామ్రేడ్ రాఘయ్య ఆశయాల్లోని భూ పోరాటాలు కొనసాగించి పేదలకు భూ పంపిణీ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కోటయ్య, వేణయ్య,యశోదమ్మ,ఇంద్రమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి మండల వ్యవసాయ శాఖ అధికారి వి.నిరంజన్ కుమార్

కోట ఫిబ్రవరి 22 (శ్రీచక్ర) : మండలంలోని ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వి.నిరంజన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని చిట్టెడు,కేశవరం గ్రామాల్లో రైతు సేవా కేంద్రంలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయడం జరిగింది.ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండే రైతులకు కలిగే ప్రయోజనాలు గురించి మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ క్లుప్తంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటల భీమా,పీఎం కిసాన్,యోజన పంట నష్టపరిహారం,అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలును రైతులు అవగాహన చేసుకోవాలన్నారు.అదేవిధంగా 2025 ఫిబ్రవరి 25వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు.ఇప్పటివరకు కోట మండలంలో సుమారు 2500 మంది రైతులకు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.నిరంజన్ కుమార్,విఏఏ,వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.



# రైతాంగం సంక్షేమమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**మార్కెట్‌ను బట్టి రైతులకు గిట్టుబాటు ధర**
**24 గంటల్లోపే ధాన్యం నగదు చెల్లింపులు**
**గత ప్రభుత్వ బకాయిలు రూ.361 కోట్లను మిల్లర్లకు చెల్లించాం**
**మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించకపోతే ఊరుకోం.. కేసులు నమోదుచేస్తా**
**నూటికి నూరుశాతం రైతుల పక్షాన నిలబడతాం**
**నెల్లూరుజిల్లాలో గత ప్రభుత్వం చెల్లించాల్సిన రవాణా,**
**హమాలీ చార్జీలను రెండురోజుల్లో చెల్లిస్తా**
**రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డితో కలిసి సంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు.**

సంగం, ఫిబ్రవరి 22 . ( శ్రీ చక్ర). రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఉదయం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయల రైతుల సొమ్ముని స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా, 1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతుల పక్షాల పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పిడిఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు.జిల్లాలో 30లక్షల గోతాలు అందిస్తాంతేమ శాతం నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లుక్షేత్రస్థాయిలో అధికార యంత్రాగం అందుబాటులో ఉంటుంది అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకుంటాంరైతుల ముఖాముఖీలో మంత్రి నాదెండ్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను అందిస్తామవి రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పినవిధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో వుండడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు అందుబాటులో తీసుకొస్తామన్నారు. ప్రతి మండలానికి కూడా ఒక డ్రయర్ అందించేందుకు, ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ భూముల్లో సిమెంట్ కల్లాలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. 50% సబ్సిడీతో టార్పాలిన్ పట్టలను రైతులు అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు జరిగేలా కౌలు రైతు చట్టంలో మార్పులు చేస్తూ రైతు భరోసా వచ్చేలా నూతన చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి చెప్పారు. పట్టుదల, నిజాయితీ గల నేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాదెండ్లఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004వ సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా వున్నప్పటి నుంచే ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, గారితో మంచి అనుబంధం వుందని, తనను సొంత కుటుంబసభ్యుడిగా చూసుకుంటూ రాజకీయంగా తనను ఆనం కుటుంబం ముందుండి నడిపించిందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆత్మకూరు అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదలతో, నిజాయితీతో పనిచేస్తున్నారని,





వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చెప్పారు. కుటుంబ నేపథ్యం వున్నప్పటికీ అంకితభావంతో పనిచేయడంతోనే ఇవన్నీ సాధ్యమని నాదెండ్ల అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల బాధలు వర్ణణాతీతం.తాము పూర్తిచేసిన ప్రాజెక్టులకు పేర్లు పెట్టుకుని ప్రారంభించుకున్నారసంగంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాన్ని రాజకీయ కేంద్రంగా వాడుకున్నార రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం- మంత్రి ఆనం, రామనారాయణరెడ్డిరాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు. 1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని, ఇప్పుడు తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వుండడం, మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పడిన బాధలు వర్ణణాతీతంగా మంత్రి చెప్పారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైసుమిల్లుల వద్ద నాలుగైదు రోజులపాటు తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులుచేయలేదన్నారు. సంగం రోడ్డు కం బ్యారేజ్‌ని నిర్మించేందుకు తాను ఆర్థికమంత్రిగా 130కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి వుందన్నారు. సీఎం గారితో కూడా ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని, అన్నదాతలకు అన్నివిధాల తమ ప్రభుత్వం హయాంలో మంచి జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం తమకు వుందన్నారు. ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాన్ని డెల్టాగా మార్చి పుష్కలంగా పంటలు పండేలా సమృద్ధిగా నేడు సాగునీరు రైతులకు అందేలా చేశామన్నారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. రైతుల ప్రయోజనాలే ఎన్‌డిఎ ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ వేమిరెడ్డిఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు. ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్‌లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 78 సహకార సంఘాలు వున్నాయని, వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేందుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, సంగం పిఎసిఎస్ ఛైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లానాయక్, సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో అపరిశుభ్రతపై మున్సిపల్, ఇర్రిగేషన్ అధికారులతో సమావేశం. నిర్వహించిన న్యాయమూర్తి.



భీమవరం ఫిబ్రవరి 22 శ్రీచక్ర.స్థానిక డిఎన్‌ఆర్ కాలేజీ రోడ్డును ఆనుకుని ప్రవహిస్తున్న పంట కాలువలో ప్లాస్టిక్ కవర్లు, ఆహార వ్యర్థాలు, చెత్త పదార్థాలు వేసి కాలువను అపరిశుభ్ర పరుస్తున్నందున దానిని నివారించుటకు తీసుకోవలసిన చర్యల గురించి స్థానిక మునిసిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో శనివారంభీమవరం 3 వ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి .లక్ష్మి నారాయణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పంట కాలువ నీరు క్రింది గ్రామాలకు త్రాగు నీరు అయినందున, నీటిని అపరిశుభ్రం చేస్తే ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. నీటిలో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అర్థమయ్యే పద్ధతుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించడం, ర్యాలీ నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు.మునిసిపల్, ఇర్రిగేషన్ అధికారులు స్పందిస్తూ తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుని నెల రోజుల్లో నివేదికను అందజేస్తామన్నారు

# వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు

**జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు**
**సంగంలో రైసుమిల్ల జెండాదిబ్బలో**
**స్టాక్‌పాయింట్‌ను తనిఖీ చేసిన మంత్రి**



సంగం ఫిబ్రవరి 22 (శ్రీ చక్ర) రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండాదిబ్బ వద్ద స్టాయిపాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్‌కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం'2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్లు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరూ కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని, ఇలాంటి చిత్తశుద్ధి గల మంత్రి సివిల్ సప్లయిస్ మంత్రిగా వుండడం మనందరి అదృష్టంగా ఎంపీ చెప్పారు. జిల్లాలోని స్టాక్ పాయింట్ల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులను అందించాలని సూచించారు. అన్ని వస్తువులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు డిఎస్పి ఆర్డిఓ పరామర్శ

## [redacted]ం ఆదేశాలు

[redacted]

ను వేగనీగా నడపడం వల్ల వ్యాన్ యొక్క వెనుక భాగం చక్రాలతో ఉన్న ఉన్న యాక్సిల్ విరిగి పోయి లారీలో ప్రయాణం చేస్తున్న సుమారు 39 మంది వ్యాన్ లో నుండి కింద పడిపోయారు. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రెవెన్యూ డివిజనల్ అధికారి, దేవరకొండ అఖిల , సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, రఘువీర్ లు పరామర్శించి క్షతగా త్రులకు మనోధైర్యాన్ని కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను, సిబ్బందిని ఆదేశించారు .అదేవిధంగా క్షతగాత్రుల యొక్క పరిస్థితి ఎప్పటి కప్పుడు ఆమెకు తెలియ చేయజేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ను ఆదేశించారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఆ ఇద్దరిని త్వరగా అవుట్ చేస్తేనే..! రేపటి భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లో గెలుపు ఎవరిదో చెప్పిన మాజీ కెప్టెన్ ఇంజమామ్..!




చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. దుబాయి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగనున్న మ్యాచ్ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా మ్యాచ్‌పై పలువురు మాజీలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆఫీషియల్ బ్రాడ్‌కాస్టర్ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ క్రికెటర్లు ఇంజమామ్ ఉల్ హక్, షాహిద్ అఫ్రిది, యువరాజ్ సింగ్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వంటి దిగ్గజాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంజమామ్ ఉల్ హక్ భారత్-పాక్ మ్యాచ్‌లో ఏ జట్టు విజయం సాధిస్తుందో జోష్యం చెప్పారు. రెండు దేశాల మధ్య మ్యాచ్ అంటే ఎప్పుడూ ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుందన్నారు.సంవత్సరానికి ఒకేసారి మ్యాచ్ జరుగుతుండడంతో ఒత్తిడి పెరుగుతుందని.. చాలా మ్యాచులు జరిగితే ఆటగాళ్లు ఒకరినొకరు దగ్గరగా ఉంటారని పేర్కొన్నారు. మ్యాచ్‌లో ఏ జట్టు సమతూకంగా ఉంటుందో.. ఆ జట్టు మ్యాచ్‌లో పైచేయి సాధించేదని.. టీ20 క్రికెట్ కారణంగా ఆట వ్యక్తిగతంగా మారిందన్నారు. ఒక ఆటగాడే మ్యాచ్ గమనాన్నే మారుస్తున్నాడని చెప్పారు. ఇటీవల భారత జట్టు బలంగానే ఉందన్నారు. ముఖ్యమంగా రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా వంటి ఆల్ రౌండర్ల కారణంగా లోయర్ ఆర్డర్‌లో జట్టు సమతూకంగా ఉందని పేర్కొన్నారు. ఈ సారి మ్యాచ్‌లో అన్నింట్లో సమతూకంగా ఉన్న జట్టే పైచేయి సాధిస్తుందని చెప్పారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఇంజమామ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఇద్దరు ప్లేయర్ బెస్ట్ ప్లేయర్స్ అనడంలో సందేహం లేదని.. ఇద్దరూ దాదాపు 20 సంవత్సరాలుగా నిలకడగా రాణిస్తున్నారని.. జట్టుపై వీరిద్దరి ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపాడు.వీరిద్దరు త్వరగా అవుట్ అయితే భారత డ్రెస్సింగ్ రూమ్‌లో గణనీయంగా మార్పు ఉంటుందని.. దాంతో పాక్ జట్టు మనోధైర్యం పెంచుతుందని మాజీ కెప్టెన్ పేర్కొన్నారు. మిగతా భారత ఆటగాళ్లు బాగా ఆడరనేది దానర్థం కాదని.. టీమిండియాలో చాలామంది ప్రతిభావంతులైన ప్లేయర్స్ ఉన్నారని.. వారంతా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారన్నారు. పాక్ ఆటగాడు బాబర్ ఆజం త్వరగా అవుట్ అయితే.. ప్రత్యర్థి బౌలర్ల అంచనాలు పెరుగుతాయని.. పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఒత్తిడి పెరుగుతుందన్నారు. పాకిస్తాన్ గెలవాలంటే.. లోయర్, మిడిల్ ఆర్డర్ రాణించాలని.. రోహిత్, విరాట్ ఇద్దరి వికెట్లను త్వరగా తీస్తే.. పాకిస్థాన్‌కు లాభిస్తుందని ఇంజమామ్ వివరించారు.

## భారత్-బంగ్లా మ్యాచ్‌పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన పీసీబీ..! అసలు ఏం జరిగిందంటే..?




చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయి వేదికగా గురువారం భారత్ ? బంగ్లాదేశ్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం సందర్భంగా చూపించిన లోగోలో పాకిస్తాన్ పేరు లోగోలో లేకపోవడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, తప్పును అంగీకరించిన ఐసీసీ.. రాబోయే మ్యాచ్‌ల సమయంలో పాకిస్థాన్ పేరుతో మూడులైన్ల లోగోను ఉపయోగించేలా చూస్తామని హామీ ఇచ్చినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సారి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, భద్రతా కారణాల నేపథ్యంలో ఆ దేశంలో పర్యటించేందుకు భారత్ నిరాకరించింది. ఈ క్రమంలో హైబ్రిడ్ మోడల్‌లో దుబాయి వేదికగా ఆడుతున్నది. దుబాయి వేదికగా జరిగిన భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారంలో లోగోలో పాక్ పేరు లేకపోవడంపై ఐసీసీకి పీసీబీ లేఖ రాసినట్లుగా ఐసీసీ వర్గాలు ధ్రువీకరించాయి. దుబాయిలో జరిగే అన్ని మ్యాచుల్లో పాకిస్తాన్ పేరు ఉండేలా.. మూడు లైన్ల లోగోను ఉపయోగిస్తామని ఐసీసీ హామీ ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్ ప్రసారంలో ఎగువ ఎడమ వైపున ఉన్న లోగోపై ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మాత్రమే కనిపించింది. ఆతిథ్య పాకిస్తాన్ పేరు మాత్రం కనిపించలేదు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయి వేదికగా ఆదివారం (ఫిబ్రవరి 23) భారత్-పాక్, మార్చి 2న భారత్ ? న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరుగనున్నది.

## కేరళను ఆదుకున్న హెల్మెట్.. ఇంతకీ ఆ రూల్ ఏంటో తెలుసా?

అహ్మదాబాద్: రంజీ ట్రోఫీ ఫైనల్లో కేరళ తొలి సారి ప్రవేశించిన విషయం తెలిసిందే. గుజరాత్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ డ్రా అయినా.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్‌తో ఆ జట్టు రంజీ ఫైనల్స్‌కు ఎంటర్ అయ్యింది. కేరళ ఆ చరిత్ర సృష్టించడానికి.. హెల్మెట్ పాత్ర కూడా ఉన్నది. గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో చివరి బ్యాట్స్‌మెన్ ఔటైన తీరు కొంత అయోమయానికి దారి తీసింది. మరో రెండు పరుగులు చేస్తే.. కేరళ ఆధిక్యాన్ని దాటేస్తుందనుకున్న సమయంలో.. గుజరాత్ బ్యాటర్ ఔటయ్యాడు. అయితే ఆ ఔట్.. ఓ భిన్నమైన రీతిలో జరిగింది.అర్జన్ నాగవస్వల్లా భారీ షాట్ కొట్టగా.. బంతి నేరుగా వెళ్లి ఫార్వర్డ్ షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సల్మన్ నిజార్ హెల్మెట్‌కు తగిలింది. పవర్‌ఫుల్ షాట్ కావడంతో.. ఆ బంతి బౌన్స్ అయ్యింది. స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సచిన్ బే చేతుల్లోకి ఆ బంతి వెళ్లింది. కానీ నిజానికి ఆ టైంలో ఏం జరిగిందో అంపైర్లు గ్రహించలేకపోయారు. డగౌట్‌లో ప్లేయర్లు కూడా కొంత కన్ఫ్యూజన్‌కు గురయ్యారు. ఇక కామెంటేటర్లు కూడా అక్కడ జరిగిన సీన్‌ను అర్థం చేసుకోలేకపోయారు. తొలుత ఫీల్డ్ అంపైర్లు ఫీల్డర్ గురించి ఆరా తీశారు. ఔట్ ఇవ్వడానికి ముందు.. వాళ్లు నిజార్ గురించి తెలుసుకున్నారు.అయితే క్రికెట్ రూల్స్ ప్రకారం.. చివరకు బ్యాటర్‌ను ఔట్‌గా ప్రకటించారు. బంతి హెల్మెట్‌కు తగిలి నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి వెళ్లడంతో గుజరాత్ బ్యాటర్ ఔటైనట్లు పేర్కొన్నారు. ఒకవేళ బంతి హెల్మెట్‌కు తాకకుండా ఉంటే, అప్పుడు దాదాపు గుజరాత్ ఫైనల్‌కు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. కానీ బీసీసీఐ, ఐసీసీ రూల్స్ ప్రకారం.. బ్యాటర్‌ను ఔట్‌గా ప్రకటించడంతో.. కేరళ ప్లేయర్లు చిందేశారు. ప్లేయర్ లేదా ఫీల్డర్.. రక్షణ కోసం ఏ పరికరాన్ని ధరించినా.. ఆ భాగానికి బంతి తగిలితే ఔట్‌గానే ప్రకటిస్తారు. బీసీసీఐ రూల్స్‌లోని క్లాజ్ 28.2 ప్రకారం.. ఫీల్డర్ ఏదైనా తన శరీర భాగంతో ఫీల్డింగ్ చేయవచ్చు. ఇక్కడ ఫీల్డర్ సల్మాన్.. తన రక్షణ కోసం హెల్మెట్ ధరించాడు. అందుకే సచిన్ అందుకున్న క్యాచ్ న్యాయమైందని రూల్స్ పేర్కొన్నాయి. ఫీల్డర్ లేదా వికెట్ కీపర్ ధరించే హెల్మెట్‌కు బంతి తగిలిన తర్వాత క్యాచ్ పట్టినా, లేక రనౌట్ అయినా, స్టంప్ చేసినా.. ఔట్‌గానే పరిగణిస్తారు. ఐసీసీ కొత్త రూల్ ఇదే చెబుతోంది.



## పాకిస్థాన్‌లో మార్మోగిన భారత జాతీయ గీతం..! సోషల్ మీడియాలో వీడియో వైరల్..!



పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆశ్చర్యకర ఘటన చోటు చేసుకున్నది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ మధ్య మ్యాచ్ జరుగుతున్నది. మ్యాచ్‌కు ముందు మ్యాచ్‌లో పాల్గొనే జట్ల జాతీయ గీతాలాపన జరిగే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల క్రికెటర్లు జాతీయ గీతాపాలన కోసం నిల్చున్నారు. ఆస్ట్రేలియా జాతీయ గీతానికి బదులుగా నిర్వాహకులు భారత దేశ జాతీయ గీతాన్ని ప్లే చేశారు. దాంతో స్టేడియంలో అభిమానులంతా కేకలు వేశారు. ఆస్ట్రేలియా క్రికెటర్లు సైతం ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత వెంటనే తప్పును గ్రహించిన నిర్వాహకులు భారత జాతీయ గీతాన్ని నిలిపివేసి.. ఆస్ట్రేలియా జాతీయ గీతాన్ని ప్లే చేశారు. అయితే, అప్పటికే భారత జాతీయ గీతంలోని 'భారత భాగ్య విధాత' వరకు ప్లే అయ్యింది. ఇందుకు సంబంధించిన సోషల్ మీడియాలో పాక్‌పై పలువురు క్రికెట్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు.వాస్తవానికి, చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో ఆడబోవడం లేదు. హైబ్రిడ్ మోడల్‌లో దుబాయి వేదికగా ఆడుతున్నది. జాతీయ గీతాలాపన సమయంలో జాగ్రత్తగా ఉండాల్సిన నిర్వాహకులు.. ఒక దేశం జాతీయ గీతానికి బదులు.. మరో జాతీయ గీతం ప్లే చేయడంపై మండిపడుతున్నారు. ఐసీసీ టోర్నీ సమయాల్లో పోటీపడే రెండు జట్ల జాతీయ గీతాలను మ్యాచ్‌కు ముందు ప్లే చేశారు. టాస్ తర్వాత ఈ కార్యక్రమం జరుగుతుంది. అనంతరం ఇరుజట్ల ఆటగాళు కరచాలనం చేసుకుంటారు. చాంపియన్స్ ట్రోఫీలో ఇదేం తొలి వివాదం కాదు. గతంలో కూడా ఐసీసీ పరిశీలనలోకి వచ్చాయి. టోర్నీ ప్రారంభానికి ముందు కరాచీలోని నేషనల్ స్టేడియంలో భారత జెండాను ఎగుర వేయలేదు. పోటీపడే అన్ని జెండాలను ఎందుకు ఎగురవేయలేదనే విమర్శలు వచ్చాయి. దీనిపై పీసీబీని ప్రశ్నించగా.. భారత జట్టు పాక్‌లో పర్యటించడం లేదని.. అందుకు ఆ దేశ జెండాను ఏర్పాటు చేయలేదని పేర్కొంది. ఆ తర్వాత పీసీబీ భారత జెండాను ఎగుర వేసింది.

## కీపర్‌గా కాదు.. అలెక్స్ క్యారీ స్టన్నింగ్ క్యాచ్..

లాహోర్: ఆస్ట్రేలియా ఫీల్డర్ అలెక్స్ క్యారీ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డేలో.. ఫిల్ సాల్ట్ కొట్టిన షాట్‌ను.. గాలిలోకి డైవ్ చేస్తూ క్యారీ క్యాచ్ పట్టేశాడు. బెన్ ద్వార్షిస్ బౌలింగ్‌లో.. మిడాన్ మీదుగా షాట్‌కు ప్రయత్నించాడు సాల్ట్. ఇక బౌండరీ వెళ్తుందనుకున్న ఆ షాట్‌కు.. అనూహ్య రీతిలో ఔటయ్యాడు బ్యాటర్. ఈ మ్యాచ్‌లో కీపర్‌గా కాకుండా ప్రధాన బ్యాటర్‌గా ఆసీస్ ప్లేయర్ అలెక్స్ క్యారీ బరిలోకి దిగాడు. అయితే మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న అతను.. స్టన్నింగ్ రీతిలో క్యాచ్ అందుకున్నాడు. రెండు కాళ్లు గాలిలో ఉండగా.. కుడి చేతిలో ఆ క్యాచ్‌ను పట్టేశాడు. ఓ గోల్‌కీపర్ తరహాలో స్టంట్ చేశాడతను. కీపర్ తరహాలో డైవ్ చేస్తూ.. మిడాన్‌లో క్యారీ అందుకున్న క్యాచ్ అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లండ్ 5.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 43 రన్స్ చేసింది. జేమీ స్మిత్ 15, సాల్ట్ 10 రన్స్ చేసి ఔటయ్యారు. బెన్ డకెట్ 10 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.




## 60 బంతుల్లో రోహిత్ శర్మ సెంచరీ కొడుతాడు..


## పాకిస్థాన్‌తో మ్యాచ్ వేళ యువరాజ్ అంచనా

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం పాకిస్థాన్, ఇండియా మధ్య హై వోల్టేజ్ మ్యాచ్ జరగనున్నది. అయితే ఆ మ్యాచ్‌కు ముందు.. మాజీ దిగ్గర బ్యాటర్ యువరాజ్ సింగ్ ఓ అంచనా వేశారు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఫామ్‌లో లేకున్నా.. అతను మ్యాచ్ విన్నర్ అని యువీ పేర్కొన్నాడు. జియోహాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వన్డే క్రికెట్‌లో ఓ బ్యాటర్‌గా రోహిత్ పెద్ద మ్యాచ్ విన్నర్ అని, రోహిత్ ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నా, అతను పరుగులు సాధిస్తున్నాడని, ఇది ప్రత్యర్థికి ప్రమాదకరమే అని, ఒకవేళ అతను ఫామ్‌లో ఉంటే, 60 బంతుల్లోనే రోహిత్ సెంచరీ కొట్టగలడని, అది అతని నాణ్యత అని యువీ తెలిపాడు. ఒకవేళ కొట్టుడు స్టార్ట్ చేస్తే, ఫోర్లు కాదు, అతను సిక్సర్లతో చెలరేగుతాడని, షార్ట్ బాల్స్ ఆడడంలో అతను దిట్ట అని, 150 కిలోమీటర్ల వేగంతో వేసినా, అతను అలవోకగా స్ట్రయిక్ చేస్తాడని చెప్పాడు. సింగిల్ హ్యాండెడ్‌గా మ్యాచ్‌ను గెలిపించే సత్తా రోహిత్‌కు ఉందని యువీ తెలిపాడు.ఆదివారం జరిగే మ్యాచ్‌లో మాత్రం పాకిస్థాన్‌కు అడ్వాంటేజ్ ఉందన్నాడు. ఎందుకంటే దుబాయ్‌లో పాకిస్థాన్‌కు ఎక్కువ ఆడిన అనుభవం ఉందని, అక్కడి కండీషన్స్ ఆ జట్టుకు బాగా తెలుసు అని, స్లో వికెట్లపై ఇండియా, పాక్ ప్లేయర్లు బాగా ఆడుతారని, స్పిన్ బౌలర్లను ఇరు జట్లు బాగా ఆడుతాయని, కాకపోతే భారత జట్టులో మ్యాచ్ విన్నర్లు ఎక్కువగా ఉన్నట్లు యువీ చెప్పాడు. పాక్ వద్ద కూడా మ్యాచ్ విన్నర్లు ఉన్నారని, కానీ ఆ రోజు ఆడే పరిస్థితిని బట్టి విజేత తెలుస్తాడని పేర్కొన్నాడు.ఇండియన్ జట్టుకు కోహ్లీ, రోహిత్ శర్మలు వెన్నుముఖ అని పాక్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ తెలిపాడు.




# మెదడును శక్తివంతంగా మార్చే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. గుజరాతోళ్లను మించిన తెలివితేటలు!






మన మెదడు శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది మానసిక సామర్థ్యాన్ని, గుర్తింపు శక్తిని, ఏకాగ్రతను, మెమరీ పవర్‌ను నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం తినడం మెదడు పనితీరును మెరుగుపరచడానికి చాలా అవసరం. కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలు మెదడు అభివృద్ధికి సహాయపడతాయి. మిగిలిన శరీర అవయవాల మాదిరిగానే మెదడుకూ పోషకాహారం ఎంతో ముఖ్యం. ఇటీవల హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఒక సంచలన విషయాన్ని వెల్లడించింది. ప్రతిరోజూ మనం వంటల్లో వాడే ఒక సాధారణ పదార్థం మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు (డిమెన్షియా) ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని తెలిపింది. ఆ అద్భుతమైన పదార్థం మరేదో కాదు, మనందరికీ తెలిసిన 'ఆలివ్ ఆయిల్'. ఆలివ్ ఆయిల్ - మెదడుకు వరం: 2024లో హార్వర్డ్ నిర్వహించిన అధ్యయనంలో, రోజుకు కనీసం 7 గ్రాముల ఆలివ్ ఆయిల్ తీసుకునే వారిలో మతిమరుపుతో వచ్చే మరణాల ప్రమాదం 28 శాతం తగ్గిందని తేలింది. జన్యుపరమైన కారణాలు, ఆహారపు అలవాట్లు ఎలా ఉన్నప్పటికీ, ఆలివ్ ఆయిల్ క్రమం తప్పకుండా తీసుకునే వారిలో ఈ ఫలితం కనిపించింది. ఆలివ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడులోని కణాల నిర్మాణాన్ని, పనితీరును మెరుగుపరుస్తాయి.దీనిలో పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడులో మంటను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. జ్ఞానాన్ని మెరుగుపరుస్తుంది, వయస్సుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణతను నివారిస్తుంది. ఇది అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది, రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: ఇవే కాకుండా, ఆలివ్ ఆయిల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, శక్తిని పెంచుతుంది, ఆకలిని నియంత్రిస్తుంది, హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది, చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వ్యాధి నివారణ, దీర్ఘాయువులో నిపుణుడైన వైద్య నిపుణులు సోగోల్ యాష్, మెదడు ఆరోగ్యానికి మధ్యధరా ఆహారం చాలా మంచిదని చెబుతారు. ఆలివ్ ఆయిల్ ఈ ఆహారంలో ఒక ముఖ్యమైన భాగం. ఏలా తినాలి?: ప్రతిరోజూ ఉదయం లేదా మధ్యాహ్నం 1-2 టేబుల్ స్పూన్ల నాణ్యమైన, కోల్డ్-ప్రెస్డ్ ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ తాగవచ్చు. రుచి కోసం నిమ్మరసం లేదా పసుపు కలపవచ్చు.ఏదోసకాయ ముక్కలపై ఆలివ్ ఆయిల్, నిమ్మరసం, ఉప్పు వేసి తినవచ్చు. సలాడ్‌లలో ఆలివ్ ఆయిల్‌ను డ్రెస్సింగ్‌గా ఉపయోగించవచ్చు. చేపలు, కూరగాయలు వేయించిన తర్వాత ఆలివ్ ఆయిల్ వేసి తినవచ్చు. ఆలివ్ ఆయిల్‌ను పచ్చిగా తీసుకోవడం వల్ల దానిలోని పాలీఫెనాల్స్ పూర్తిగా అందుతాయి. ఆలివ్ ఆయిల్‌ను తక్కువ ఉష్ణోగ్రతలో (350ళీఈ లేదా అంతకంటే తక్కువ) వంట చేయడానికి ఉపయోగించాలి. ఎక్కువ వేడిలో వండకూడదు. ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన వ్యాయామం, మంచి నిద్రతో పాటు మంచి ఆహారం తీసుకుంటే మెదడు ఆరోగ్యంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. ప్రతిరోజూ ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# డిన్నర్ తర్వాత ఇది ఒక్కటి తీసుకుంటే చాలు.. పూర్వీకుల్లా బలంగా ఉంటారు.!





యాలకులు భారతీయ ఆహార సంస్కృతిలో ఒక ముఖ్యమైన మసాలా పదార్థం. దీనిని వంటల్లో ఉపయోగించడంలోనే కాదు, ఆయుర్వేదంలోనూ అధిక ప్రాముఖ్యత ఉంది. యాలకులు తియ్యటి సువాసనతో పాటు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నమిలితే శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. జీర్ణ వ్యవస్థకు మేలు యాలకుల్లో ఉన్న నేచురల్ ఆయిల్స్ జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వలన అజీర్ణం, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత ఆసిడ్ రిఫ్లక్స్ సమస్య ఎక్కువగా వస్తుంది. యాలకులు మైదాన గ్రంథులను ఉత్తేజపరిచి కడుపులో ఆసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. రక్త పోటు నియంత్రణ యాలకులు నాచురల్ డయూరెటిక్‌గా పనిచేసి అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది శరీరంలో సోడియం నిల్వలను నియంత్రించడంలో సహాయపడుతుంది. యాలకుల్లో న్యూట్రియంట్స్ మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంటాయి. ఇది ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తీసుకోవడం వల్ల గాడి నిద్రకు సహాయపడుతుంది. శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం యాలకుల్లో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో శ్వాస సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి. రాత్రి పూట దీన్ని తీసుకోవడం వలన జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనిలోని యాంటీ-ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. చర్మ ఆరోగ్యానికి మేలు యాలకులు డిటాక్సిఫైయింగ్ గుణాలను కలిగి ఉండటంతో శరీరంలోని విషతత్వాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మొటిమలు, మురికి నుంచి రక్షణ ఇస్తుంది.దీనిలోని మటాబాలిజాన్ని పెంచే గుణాన్ని కలిగి ఉంటాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, కొవ్వును త్వరగా కరిగించుకోవడానికి సహాయపడుతుంది. యాలకులు ప్రాకృతిక మూత్రవిసర్జక గుణాలను కలిగి ఉంటాయి. ఇది మూత్రాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మూత్ర సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎలా తినాలి? భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నేరుగా నమిలి తినవచ్చు. గోరువెచ్చని నీటితో లేదా పాలతో కలిపి తాగవచ్చు. యాలకులను పొడి చేసి తేనెతో మిక్స్ చేసి తీసుకోవచ్చు.

# నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా? ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..తుర్రున గుర్రు పెడతారు!

పసుపు పాలు, దీనిని "గోల్డెన్ మిల్క్" అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.


# ప్లాస్టిక్ కప్‌లో వేడి వేడిగా టీ తాగుతున్నారా? అయితే యమలోకానికి సిద్ధం కావాల్సిందే!


ప్లాస్టిక్ కప్‌లో టీ తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే వాదనకు మద్దతు ఇవ్వడానికి పరిమిత శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. అయినప్పటికీ, ప్లాస్టిక్ కప్పుల నుండి వేడి పానీయాలు తాగడం గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే వేడి ప్లాస్టిక్‌లోని రసాయనాలు ద్రవంలోకి లీక్ అయ్యేలా చేస్తుంది.ప్లాస్టిక్‌లలో రసాయనాలు: ప్లాస్టిక్ కప్పులను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రసాయనాలు, బిస్ ఫినాల్ ఎ (బిపిఎ) మరియు థాలేట్స్ వంటివి, హార్మోన్ల అంతరాయాలుగా గుర్తించబడ్డాయి. ఈ రసాయనాలు శరీరంలోని సహజ హార్మోన్ల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి, ఇది క్యాన్సర్ సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్లాస్టిక్ కప్పు వేడి టీ వంటి వేడి ద్రవంతో నిండినప్పుడు, ప్లాస్టిక్ నుండి రసాయనాలు పానీయంలోకి లీక్ అయ్యే ప్రమాదం ఉంది. అధిక ఉష్ణోగ్రతలు ఈ లీచింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. పరిశోధన ఫలితాలు: ప్లాస్టిక్ కప్పుల వాడకం , క్యాన్సర్ ప్రమాదం మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని చూపించే అధ్యయనాలు పరిమితం. అయితే, కొన్ని అధ్యయనాలు ఃఖం వంటి ప్లాస్టిక్‌లలోని రసాయనాలకు గురికావడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ , ఇతర హార్మోన్-సంబంధిత క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. ప్లాస్టిక్ కప్పుల వాడకం క్యాన్సర్ ప్రమాదంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, పునరుత్పత్తి సమస్యలు ఉన్నాయి. ప్లాస్టిక్ రకాలు: ప్లాస్టిక్ కప్పులు సాధారణంగా పాలీస్టైరిన్ (స్టైరోఫోమ్), పాలీప్రొఫైలిన్ వంటి వివిధ రకాల ప్లాస్టిక్‌లతో తయారు చేయబడతాయి. పాలీస్టైరిన్ వేడిచేసినప్పుడు స్టైరిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది, ఇది క్యాన్సర్ కారకంగా పరిగణించబడుతుంది. పాలీప్రొఫైలిన్ సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది, అయితే ఇది వేడిచేసినప్పుడు ఇతర రసాయనాలను కూడా విడుదల చేయవచ్చు. ముందు జాగ్రత్తలు: క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి, ప్లాస్టిక్ కప్పులలో వేడి పానీయాలు తాగడం మానుకోవడం మంచిది. బదులుగా, గాజు, సిరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ఇతర పదార్థాలతో చేసిన కప్పులను ఉపయోగించడం మంచిది. ప్లాస్టిక్ కప్పులో టీ తాగాలా వద్దా అనేది వ్యక్తిగత ఎంపిక. ప్లాస్టిక్ కప్పుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి మీరు ఆందోళన చెందుతుంటే, ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం మంచిది.



# దోసకాయలను కట్ చేసినప్పుడు విత్తనాలను పడేయకండి.. వాటితో ఎన్నో లాభాలు

। మనకు మార్కెట్‌లో రెండు రకాల దోసకాయలు లభిస్తాయన్న సంగతి తెలిసిందే. కీరదోసతోపాటు కూర దోస కాయలు కూడా మనకు లభిస్తాయి. అయితే కీరదోసలో ఉండే విత్తనాలు చాలా పలుచగా ఉంటాయి. కనుక వీటిని ప్రత్యేకంగా సేకరించి తినలేం. అదే కూర దోసకాయల్లోని విత్తనాలు అయితే కాస్త మందంగా ఉంటాయి. ఇక చాలా మంది ఈ విత్తనాలను పడేస్తుంటారు. కేవలం దోసకాయను మాత్రమే కూరల్లో వేస్తుంటారు. అయితే వాస్తవానికి దోసకాయ విత్తనాలు కూడా ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. దోసకాయ విత్తనాలను ఎండ బెట్టి వేయించుకుని తినవచ్చు. సాయంత్రం సమయంలో స్నాక్స్‌కు బదులుగా దోసకాయ విత్తనాలను తింటే రుచికి రుచి, పోషకాలకు పోషకాలు లభిస్తాయి. దోసకాయ విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో తింటుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.అధిక బరువు తగ్గవచ్చు..దోసకాయ విత్తనాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరగుపరుస్తుంది. ఈ విత్తనాలను తింటుంటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్దకం ఉండదు. అలాగే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దోసకాయ విత్తనాల్లో చాలా వరకు నీరే ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. శరీరం హైడ్రేట్ అవుతుంది. దోస విత్తనాలను తింటుంటే శరీర జీవక్రియలు కూడా సరిగ్గా నిర్వహించబడతాయి. శరీర ఉష్ణోగ్రత క్రమబద్దంగా ఉంటుంది. కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు దోస విత్తనాలను రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ విత్తనాల్లో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.బీపీ తగ్గుతుంది..దోసకాయ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. మన శరీరం క్యాన్సర్, గుండె పోటు వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పకుండా దోసకాయ విత్తనాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు సహాయం చేస్తాయి. దోస విత్తనాల్లో మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాల్లో ఉండే మినరల్స్ బీపీని తగ్గిస్తాయి. గుండె సాధారణంగా కొట్టుకునేలా చేస్తాయి.ఎముకల దృఢత్వానికి..దోస విత్తనాల్లో విటమిన్ ఇ, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ ఇ వల్ల ఫ్రీ ర్యాడికల్స్ కారణంగా దెబ్బ తిన్న చర్మ కణాలు రిపేర్ అవుతాయి. ఫ్యాటీ యాసిడ్ల వల్ల చర్మానికి తేమ లభిస్తుంది. సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. దోస విత్తనాల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాల్లో ఉండే మినరల్స్ ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ రాకుండా చూసుకోవచ్చు. దోస విత్తనాల్లో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. జింక్ వల్ల తెల్ల రక్త కణాలు వృద్ధి చెందుతాయి. ఇవి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇలా దోస విత్తనాలను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.






# ప్రభాస్ ఫౌజీలో హాలీవుడ్ యాక్టర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఫౌజీ. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఫౌజీలో రజాకార్ల నేపథ్యంలో సాగే ఓ భారీ ఎపిసోడ్ ఉంటుందట. ఈ సీక్వెన్స్ సినిమాలోనే హైలైట్ గా నిలవనుందని అంటున్నారు. ఈ విషయం బయటికొచ్చిన దగ్గర నుంచి అందరికీ ఫౌజీపై ఇంట్రెస్ట్ పెరుగుతుంది. ఫౌజీలో రజాకార్ల ఎపిసోడ్ లో ఎమోషన్స్ కు, యాక్షన్ కు పెద్ద పీట వేయబోతున్నారని దానికి సంబంధించిన సీన్స్ ను మార్చిలో షూట్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ ఎపిసోడ్ లో ఓ కీలక పాత్ర ఉందట. ఆ కీలక పాత్ర కోసం ఓ హాలీవుడ్ యాక్టర్ ను రంగంలోకి దింపుతున్నాడట డైరెక్టర్ హను. సదరు నటుడు ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలుగా మేకోవర్ అవుతున్నాడని తెలుస్తోంది. అయితే ఆ హాలీవుడ్ యాక్టర్ ఎవరనేది చిత్ర బృందం త్వరలోనే అనౌన్స్‌చేయనుందట. మొత్తానికి ఫౌజీ కోసం హను ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఫౌజీలో పవర్‌ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఉందని, మునుపెన్నడూ చూడని యాంగిల్ లో ప్రభాస్ ఈ ఫ్లాష్ బ్యాక్ లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మరో హీరోయిన్ కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. మరి అందులో నిజమెంతన్నది తెలియదు. ఏదేమైనా ఫౌజీ సినిమా ఏదొక అప్డేట్ తో నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# బాలకృష్ణ 'డాకు మహారాజ్' ఏ నెంబర్.1

నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొంది గత నెల సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన డాకు మహారాజ్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద డాకు మహారాజ్ సినిమా రూ.150 కోట్లకు మించి వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ వరుసగా నాల్గవ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకుని డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఈ సినిమాకు తమన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు యాక్షన్ సన్నివేశాల స్థాయిని తమన్ పెంచాడు. బాలకృష్ణతో వరుసగా నాల్గవ విజయాన్ని తమన్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఓటీటీలో డాకు మహారాజ్ సందడి కొనసాగుతోంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు డాకు మహారాజ్ సిద్ధం అయ్యాడు. ఇటీవలే ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్‌లో సినిమా స్ట్రీమింగ్ కావడం మొదలైంది. తెలుగుతో పాటు హిందీ, ఇతర సౌత్ భాషల్లోనూ సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నందమూరి అభిమానులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు డాకు మహారాజ్ సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్నారు. తక్కువ సమయంలోనే అత్యధిక వ్యూస్‌ను రాబట్టిన సినిమాగా నెట్‌ఫ్లిక్స్‌లో డాకు మహారాజ్ సినిమా నిలిచింది. ఇక ఇండియాలో టాప్‌లో ట్రెండ్ అవుతున్న సినిమాగా కూడా డాకు మహారాజ్ సినిమా నిలిచింది. డాకు మహారాజ్ సినిమా బాక్సాఫీస్ వద్ద షేక్ చేసినట్లుగానే ఓటీటీలోనూ అందరి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అన్ని భాషల ప్రేక్షకులు డాకు మహారాజ్ సినిమాను ఆదరిస్తున్నారు. దాంతో హిందీ సినిమాలను పక్కకు నెట్టి నెట్ ఫ్లిక్స్ ఇండియాలో నెం.1 స్థానంలో నిలిచింది. హాలీవుడ్ సినిమాల స్థాయిలో ఈ సినిమాకు వ్యూస్ లభిస్తున్నాయని నెట్‌ఫ్లిక్స్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు అదిరి



పోయే మ్యూజిక్ ఉండటంతో సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ఊర్వశి రౌతేలాతో చేసిన సీన్స్, దబిడి దిబిడి సాంగ్‌కి నార్త్ ఇండియన్ సినీ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కుతుంది. నెట్‌ఫ్లిక్స్‌లో దక్కుతున్న స్పందనకి సంతోషం వ్యక్తం చేస్తూ సంగీత దర్శకుడు తమన్, దర్శకుడు బాబీ ట్వీట్స్ చేశారు. బాలకృష్ణ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాల తర్వాత చేస్తున్న సినిమా కావడంతో డాకు మహారాజ్ పై మొదటి నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నాగవంశీ నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మంచి లాభాలు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో బాలకృష్ణకు జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించగా ముఖ్య పాత్రల్లో శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా నటించారు. బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ఈ సినిమాలో విలన్‌గా నటించి మెప్పించాడు. యానిమల్ సినిమాలో మాదిరిగానే చాలా స్టైలిష్ గా బాబీ డియోల్ డాకు మహారాజ్‌లో కనిపించారు.



# వీరమల్లు నర్గీస్ రహస్య వివాహం..!

పవన్ కళ్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న 'హరి హర వీరమల్లు' సినిమాలో నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆమెది గెస్ట్ రోల్ అయినా సినిమా కథలో ఆమె పాత్ర అత్యంత కీలకంగా ఉంటుంది అంటూ మేకర్స్ చెబుతూ వస్తున్నారు. ఇప్పటికే సినిమా కోసం ఆమె పోర్షన్ షూటింగ్ పూర్తి చేశారని తెలుస్తోంది. నర్గీస్ ఫక్రీ బాలీవుడ్‌లోనూ ఈమధ్య కాలంలో స్పీడ్‌గా సినిమాలు చేయకుండా స్లో అండ్ స్టడీ అన్నట్లుగా సినిమాలు చేస్తోంది. కొత్త సినిమాలకు కమిట్ కాకపోవడంకు కారణం ఏంటి అంటూ గత కొన్ని రోజులుగా ఈ అమ్మడి గురించి జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. ఎట్టకేలకు నర్గీస్ ఫక్రీ ఇండస్ట్రీలో బిజీగా లేకపోవడానికి కారణం తెలిసింది. ఇటీవల నర్గీస్ ఫక్రీ తన బాయ్ ఫ్రెండ్ టోనీ బేగ్ ను వివాహం చేసుకుంది. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. ప్రేమించుకుంటున్న వీరిద్దరూ ఒకటి రెండు సార్లు మీడియా కంట పడ్డారు. కానీ ఆ సమయంలో నర్గీస్ పెద్దగా రియాక్ట్ కాలేదు. వ్యాపారవేత్త అయిన టోనీ బేగ్‌తో వివాహం కారణంగా నర్గీస్ ఈమధ్య కాలంలో సినిమాలను తక్కువ చేసింది. రాక్‌స్టార్ సినిమాతో బాలీవుడ్‌కి పరిచయం అయి అదే పేరుతో రాక్‌స్టార్ నర్గీస్ అంటూ పిలిపించుకుంటున్న నర్గీస్ ఆ తర్వాత బాలీవుడ్‌లో ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రస్తుతం హరి హర వీరమల్లు సినిమాతో పాటు హౌస్‌ఫుల్ 5 సినిమాలోనూ నటిస్తోంది. ఆ సినిమాల షూటింగ్ పూర్తి చేసి పెళ్లి పీటలు ఎక్కిన నర్గీస్ తిరిగి సినిమాల్లో నటించేందుకు కొంత సమయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. చిన్న బ్రేక్ తీసుకుని బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వనున్న నర్గీస్‌కి ఆ సమయంలో ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి. నర్గీస్ వివాహం గురించి ముందస్తు సమాచారం లేకపోవడంతో పాటు, ఇండస్ట్రీకి చెందిన వారిని ఆహ్వానించకపోవడం ఇంకా పలు కారణాల వల్ల మీడియా వర్గాల్లో రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ముఖ్యంగా నర్గీస్ టోనీ బేగ్ ల వివాహం రహస్యంగా జరిగిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయ్. అమెరికా లాస్ ఏంజెల్స్‌లోని ఒక స్టార్ హోటల్‌లో వీరిద్దరి వివాహం జరిగింది. వారి సన్నిహితుల ద్వారా ఈ విషయం బయటకు వచ్చింది. కానీ ఇప్పటి వరకు నర్గీస్ ఫక్రీ తన వివాహం గురించి బయటకు చెప్పలేదు. సాధారణంగా సెలబ్రెటీలు తమ పెళ్లి ఫోటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటారు. కానీ ఈ అమ్మడు మాత్రం పెళ్లి ఫోటోలను షేర్ చేయక పోవడం విడ్డూరంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి సీక్రెట్ వ్యవహారంగా పెళ్లిని ఎందుకు ఉంచుతుంది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ముందు ముందు అయినా నర్గీస్ తన పెళ్లి విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తుందా లేదా రహస్యంగానే కంటిన్యూ చేస్తుందా అనేది చూడాలి.



# అంచనాలను పెంచేసిన ఓదెల2 టీజర్




తమన్నా తెలుగు సినిమా చేసి చాలా రోజులవుతుంది. చిన్న గ్యాప్ తర్వాత ఇప్పుడు తమన్నా చేసిన సినిమా ఓదెల2. అయితే ఇప్పటివరకు తమన్నా కెరీర్ లో చేసిన ప్రతీ పాత్ర గ్లామర్ తో కూడుకున్నదే. ఓదెల2 సినిమాలో తమన్నా తను ఎప్పుడూ కనిపించే పాత్రలకు భిన్నంగా కనిపిస్తుంది. ఈ సినిమాలో తమన్నా అఘోరిగా నటించింది. రీసెంట్ గా ఈ సినిమా టీజర్ ను మహా కుంభ మేళా సందర్భంగా కాశీలో రిలీజ్ చేశారు. 1.52 నిమిషాల నిడివి ఉన్న ఓదెల2 టీజర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. శివునికి తన జీవితాన్ని అంకితం చేసిన మంచి మనిషికి, ఓ ఆత్మకు మధ్య జరిగే కథగా ఓదెల2 తెరకెక్కినట్టు టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. టీజర్ లో నాగ సాధువు పాత్రలో తమన్నా స్క్రీన్ ప్రెజెన్స్ చాలా ఆకట్టుకునేలా ఉంది. సినిమాలోని విజువల్స్ నుంచి చాలా మంచి షాట్స్ ను కట్ చేయగా, వాటిన తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో మరింత థ్రిల్లింగ్ గా మరల్చాడు మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్. అశోక్ తేజ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు సంపత్ నంది రచనా సహకారం అందించగా, డి. మధు ఓదెల2ను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా నాలుగేళ్ల కిందట రిలీజైన ఓదెల రైల్వే స్టేషన్ కు సీక్వెల్ గా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇంట్రెస్టింగ్ కథతో ఇంటెన్స్ యాక్షన్ ను బ్లెండ్ చేస్తూ ఎమోషన్స్, థ్రిల్స్ తో రోలర్ కోస్టర్ గా ఓదెల2 రూపొందిందని టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. కాకపోతే టీజర్లో కొన్ని సీన్స్, క్యారెక్టర్లను చూస్తుంటే అరుంధతి సినిమా గుర్తొస్తుంది. మొత్తానికి ఓదెల2 టీజర్ తో సినిమాపై అంచనాలను పెంచిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ధనుష్.. ఎంతైనా గ్రేటే..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ దూసుకుపోతున్నారు. ఓవైపు హీరోగా వరుస సినిమాలు చేస్తూ అలరిస్తున్నారు. మరోవైపు దర్శకుడిగా ప్రేక్షకులను మెప్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. గత ఏడాది రాయన్ తో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు జాబిలమ్మ నీకు అంత కోపమా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు ధనుష్. తన మేనల్లుడు పవీష్ నారాయణన్ ను హీరోగా జాబిలమ్మ నీకు అంత కోపమా మూవీతో పరిచయం చేశారు. జెన్ జీ బ్యాచ్‌ను టార్గెట్ చేస్తూ తీసిన ఆ మూవీ రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రోమ్ కామ్ డ్రామాగా ఆడియన్స్ ను మెప్పించింది. కొంతమంది కుర్రాళ్లు, కుర్ర భామలతో తెరకెక్కిన ఆ మూవీ.. మంచి రెస్పాన్స్ అందుకుంటుంది. అయితే ఆ సినిమాకు సంబంధించిన ఓ రిహార్సల్ వీడియో.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. అందులో పవీష్ కు ధనుష్.. సీన్ ను నెరేట్ చేస్తూ కనిపించారు. అంతే కాదు..

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**